


# కౌముది పై మీ ప్రతిస్పందన

## ఇరవైఆరేళ్ళ తరువాత గురుశిష్యుల్ని కలిపిన కౌముది

Dear Editor,

Refer the article "Ma Manchi teacherlu" in Koumudi (web monthly) Feb 2007 edition.
Convey my best wishes to my student Gundalapalli Ravishenkar, at NS M Public School, Patamata , Vijayawada .
Please send his mail addresses if you have.

Thanking you,
Yours ,

S M CHAVALI
(Chavali Satyanarayana Murty)
babuchavali@rediffmail.com

This is amazing. నేను పేర్లు వ్రాసిన మంచి మాష్టారుల్లో చావలి సార్ కూడా ఉన్నారు.

వెంటనే ఆయనకి సమాధనం ఇస్తాను. చావలి సార్ నేను 7వ తరగతి లో ఉన్నప్పుడు విశాఖపట్నం వెళ్ళిపోయారు. 26 సంవత్సరాల తరువాత ఆయన ఈ రోజు ఇలా కౌముది ద్వారా దగ్గరైనందుకు చాలా ఆనందంగా వుంది. ఒక మంచి మాష్టారునీ, ఆయన్ని నిరంతరం తలుచుకునే ఒక చిన్న విద్యార్ధిని కలిపిన కౌముది కి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు అయితే త్వరలో ఎక్కడున్నావో నేస్తం కి కూడా నా దగ్గర వున్న చిన్న నాటి ఫోటొలు పంపుతాను.

బహు ధన్యవాదములు,

డా.గుండ్లాపల్లి రవిశంకర్

Dear Sri Kiran,
Thank you very much for Mr.Ravishankar'saddress.
I am contacting him now.
With regards -- Chavali

You made a hat trick issue. KOUMUDI is showing consistant growth and raising the bar every month. Congratulations to the whole team.

**- RK Sundar , Kuwait**

I have been silent observer for KOUMUDI since it's inaugural issue. I was not sure initially how long you can bring the issue with so many features. But after looking the third issue with many more features, I am sure you will keep up the standards. Wish you best of luck.

**- Ramineni Kiran Kumar, Detriot**

లోగడ అంటే 20-25 సంవత్సరాల క్రిందట విజయ అనే ఒక మాస పత్రిక వచ్చేది. అందులో మళ్ళీ చిన్న చిన్న విభాగాలు ఉండేవి, కథలకొకటీ, ఒక నవలా, జోక్స్ సెక్షనూ, సినిమా విభాగం ఇలా. కౌముది ని చూస్తుంటే అదే గుర్తొస్తోంది. కథలూ, కవితలూ, సీరియల్సూ, ఫీచర్సూ ఒక భాగంలోనూ, ప్రముఖుల కాలమ్స్ మరొక భాగంలోనూ, స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల మినీ జీవిత చరిత్రలు మరో భాగంలోనూ, పాఠకుల ఆర్టికిల్స్ మరో భాగంలోనూ -ఇలా అన్నీ బావుంటూన్నాయి. పత్రికని ఆర్గనైజ్ చేసే విధానం చూస్తుంటే ఎంతో అనుభవమున్న సంపాదక వర్గం దీని వెనకాల వున్నట్టు ప్రస్ఫుటమౌతోంది.

**-బేతవోలు సత్యవతి , ఆస్ట్రేలియా**

మార్చి సంచికలోని అలనాటి ఆణి ముత్యం చదివి మళ్ళీ ఒకసారి రావిశాస్త్రి గారితో పనిచేసిన రోజులు గుర్తుచేసుకున్నాను
నేను వారి వద్ద 5 సంవత్సరాలు జూనియర్ లాయర్ గా ప్రాక్టీసు చేశాను. వారి కథ చదవడం నాకెంతో ఆనందాన్నిచ్చింది.

**-కృత్తివెన్ను రాంబాబు , హైదరాబాదు**

జొన్నలగడ్డ లలిత గారి కథ కొత్తరకంగా సాగింది. చిన్నప్పుడే చనిపోయిన తన ప్రియమైన బిడ్డ ఆత్మ తనని ఎలా వెన్నంటి వుంటుందో సరికొత్త కథా సంవిధానంతో నడిపారు. వారికి అభినందనలు

**-లాతా బి. రావు - ఆస్టిన్**

పి.వి.డి.ఎస్.ప్రకాష్ గారి కథా వస్తువు పాతదే ఐనా చెప్పిన విధానం సరళంగా సులువుగా చదివిస్తూ కళ్ళకు కట్టినట్లుంది.ముఖ్యంగా చివరి సన్నివేశం మనసుల్ని కదిలించింది.

**- అమంచర్ల రూప్ కుమార్ , కెనడా**

ఉగాది ప్రత్యేక సంచికగా ఏమైనా విశేష రచనలు అందిస్తారేమోనని ఎదురు చూసిన మాకు మార్చి సంచిక కొంచెం నిరాశ కలిగించింది. సంచిక బావుందిలెండి, ఉగాది ప్రత్యేకతలేమీ లేవంటున్నానంతే

**- ఝాన్సీ లక్ష్మి. కె. క్వీన్స్ , న్యూయార్క్**

విదేశాల నుంచీ వెలువడే చాలా తెలుగు వెబ్ మాగజైన్లు కేవలం కథలూ, కవితలూ, వ్యాసాలూ మాత్రమే ప్రచురిస్తాయి. పరిశోధనాత్మక ఫీచర్లూ, వ్యక్తిగతమైన ఇంటర్వ్యూలు ఉండవు. దీనికి కారణం వారికి గల పరిమితమైన వనరులు కావొచ్చు. ఐతే వాటన్నింటినీ అధిగమించి, ప్రతినెలా మూడు ఇంటర్వ్యూలతో వెలువరిస్తున్న కౌముది తనదైన బలీయమైన ముద్ర వేసింది. ఒక్కో ఇంటర్వ్యూని కథనంగా

మార్చడం వెనుకనున్న శ్రమ ఊహించుకోగలం. నిర్వాహకులకి మా అభినందనలు.

**- తుర్లపాటి సర్వేశ్వర రావు , ఖైరతాబాదు, హైదరాబాదు**

'విజేత' కథనాలు చాలా స్ఫూర్తిదాయకంగా వుంటున్నాయి. ఐతే ఎక్కువగా వారి విజయాలనే హైలైట్ చేస్తున్నారు. అలా కాక వారి వైఫల్యాలనూ, వాటిని వారు అధిగమించిన వైనాన్నీ కూడా తెలియచేస్తే బావుంటుంది. ఆలోచించగలరు.

**-హెచ్.ఆర్.కె.పద్మలత , శాక్రిమెంటో**

ఆ పాట మధురం శీర్షిక చదువుతుంటే 1975-80 ప్రాంతాల్లో ఆలిండియా రేడియోలో ప్రసారమైన ఒక వివిధ భారతి కార్యక్రమం గుర్తొస్తోంది. అన్ని వయసుల పాఠకులనీ ఆకర్షించే శీర్షికలు నిర్వహించడంలో కౌముది కి సాటిలేదని నిరూపిస్తున్నారు.

**-కోగంటి ఉషా బాల, అల్బనీ, న్యూయార్క్**

'మామంచి టీచర్లు' శీర్షిక చాలా బావుంటోంది. ఎన్నో ఏళ్ళ క్రిందట పాఠాలు నేర్పిన టీచర్లని గుర్తు చేసుకోవడం ఎంత కమ్మటి అనుభూతి..!

**- జంపని కిరణ్ కుమార్, లాంగ్ బీచ్, కాలిఫోర్నియా**

జె.యు.బి.వి.ప్రసాద్ గారి అస్త్రం పలు దిక్కులకి బాణాలు వదులుతూ మా వైపు ఎప్పుడొస్తుందో అని భయ పెడుతోంది.

**- వి.ఆర్ . రఘుబాబు, సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్, మినియాపోలిస్**

గొల్లపూడి మారుతీరావు గారి శీర్షిక చూడగానే ప్రాణం లేచి వచ్చినట్లనిపించింది. ఇంటర్ నెట్ లో వారి రచనలు చదివి చాలా రోజులైంది. ప్రత్యి వ్యాసమూ దానికదే ఒక గొప్ప ఆణిముత్యం. వారి విశ్లేషణా నైపుణ్యానికి ఎంతో ఆశ్చర్యపడుతుంటాము..

**- కృష్ణప్రియ, మధుబాల, శ్రీ మణి - ఇండియానాపోలిస్**

